# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 435 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.10.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## ప్రధాని మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

ప్రధాని నరేంద్రమోదీ రక్షా బంధన్ వేడుకలను విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులతో కలిసి జరుపుకొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి కి మహిళా మంత్రులు రాఖీ కట్టారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డికిమహిళామంత్రులురాఖీలుకట్టారు. మంత్రులు కొండాసురేఖ,సీతక్క, పార్టీ నేతలు తదితరులు సీఎంకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.


## తెలంగాణ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు!



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సాధి కారత సహా కోటీశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం కార్యక్రమాలు, పథకాల అమలు చేస్తు న్నామని, ఉద్ఘాటించారు. రాష్ట్రాభివృద్ధిలో మహిళ లందరూ భాగస్వాముల య్యే వరకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పుకొచ్చారు. మహిళల రక్షణ, భద్రత, అభివృద్ధి, సంక్షేమంలో రాజీలేదని సీఎం రేవంత్‌రెడ్డి,పేర్కొన్నారు.

## ఇవాళ అల్లూరిలో సీఎం చంద్రబాబు పర్యటన



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

ఆంధ్రప్రదేశ్ : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం సీఎం చంద్రబాబు అల్లూరి జిల్లా పాడేరులో పర్యటించనున్నారు. ఉదయం గన్నవరం నుంచి హెలికాప్టర్‌లో లగిశపల్లికి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో వంజంగి గ్రామానికి వెళ్తారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని ప్రసంగిస్తారు. ఆ తర్వాత కూటమి నేతలతో సమావేశమవుతారు.

## వరుస సెలవులు కావడంతో తిరుమలకు పోటెత్తిన భక్తులు




తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 9

శ్రీవారి దర్శనాని కోసం భూదేవి కాంప్లెక్స్ వద్ద బారులు శ్రీవారి దర్శనం టోకెన్ తీసుకోవడానికి టికెట్ కౌంటర్ల వద్ద రద్దీ మధ్యాహ్నం 2 గంటల నుంచి పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు

## రాష్ట్ర రాజధానిలో ఘనంగా రాఖీ వేడుకలు నిర్వహించిన మంత్రి సీతక్క

**మంత్రుల నివాసాలలో సోదరీ భావంతో నిండిపోగా పండగ వాతావరణం నెలకొంది**

**సోదరి సీతక్కకు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రముఖులు**







హైదరాబాద్, నివాస్ న్యూస్ ఆగస్టు 9,

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి. ధనసరి సీతక్క రాఖీ పండుగను రాష్ట్ర రాజధానిలో ఘనంగా జరిపారు. సోదర సోదరీమణుల అనుబంధాన్ని ప్రతిబింబించే ఈ పండుగ సందర్భంగా, సీతక్క స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, హైదరాబాదులో అందుబాటులో ఉన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, నేతల నివాసాలను సందర్శించారు. ప్రతి ఒక్కరి చేతికి రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి, పండుగ ఆనందాన్ని పంచుకున్నారు మంత్రి సీతక్క. నాయకులు తమ సొంత సోదరిగా భావించి సీతక్కను ఆప్యాయంగా ఆహ్వానించారు. రాఖీ కట్టించుకుంటూ "సోదరి సీతక్క" అంటూ ఆత్మీయంగా పలకరించి, ఆశీర్వాదాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. సీతక్క రాకతో సీఎం, మంత్రుల నివాసాలు సోదర భావంతో నిండిపోగా, పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. ఈ సందర్భంగా సీతక్క "రాఖీ పండుగ మన మధ్య ఉన్న అనుబంధాలను మరింత బలపరుస్తుంది. ఇలాంటి సోదర భావం, పరస్పర గౌరవం ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఉదయం తన నివాసమైన ప్రజాభవన్‌కు విచ్చేసిన ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ కి మంత్రి సీతక్క రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తన నివాసం కి విచ్చేసిన నాయకులు, భద్రతా సిబ్బంది, వ్యక్తిగత సిబ్బందికి సీతక్క రాఖీలు కట్టి ఆశీర్వదించారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వెలుగొందాలని ఆమె ఆకాంక్షించారు.

## రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు పట్టాల పంపిణీ ఎంతో సంతృప్తిని ఇచ్చింది

**2029 నాటికి ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నిజం చేస్తాం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 633 మందికి పట్టాల పంపిణీలో వర్చ్యువల్ గా పాల్గొన్న సిఎం చంద్రబాబు**



అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 9

అమరావతి 2029 నాటికి ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నిజం చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో 3సెంట్ల ఇంటి స్థలం ఇస్తామనే హామీని అమలుచేస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో పేదలు రెండు మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటే వాటిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. ఈ విషయం ఇప్పటికే ఎమ్మెల్యేలకు చెప్పామని...పలుచోట్ల వారు చొరవ తీసుకుని అర్హులకు పట్టాలు ఇప్పించడం అభినందనీయమని అన్నారు. నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 633 మందికి పట్టాల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు వర్చ్యువల్‌గా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారాయణ విన్నపం మేరకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆన్లైన్‌లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ:...."రాఖీ పండుగ రోజు ఆడబిడ్డలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఈ రోజు భగత్ సింగ్ కాలనీలో పట్టాలు అందుకున్న 633 మందికి శుభాకాంక్షలు. ఎక్కడ ఏ అవకాశం ఉన్నా పేదలకు సాయం చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుంది. నెల్లూరులో చొరవ తీసుకుని అన్ని సాంకేతిక సమస్యలు పరిష్కరించి మహిళలకు పట్టాలిచ్చిన నారాయణకు అభినందనలు"అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పేదలను ఆదుకనేందుకు సూపర్ సిక్స్ సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని....సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయని సిఎం అన్నారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని....ప్రభుత్వం ఇచ్చే పింఛన్లు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీవభ, అన్నా క్యాంటీలు వంటి సంక్షేమ కార్యక్రమాలతో పేదల జీవన ప్రమాణాలు పెంచుతున్నామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంతో ఆడబిడ్డలకు మరింత మేలు జరుగుతుందని సిఎం అన్నారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మస్తానమ్మ, సయ్యద్ సబీహా అనే మహిళలు సిఎంతో మాట్లాడారు. దశాబ్దాలుగా తాము ఇక్కడ నివాసం ఉంటున్నా...ఈ రోజు ప్రభుత్వ చొరవ వల్ల తమకు పట్టాలు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన సిఎం చంద్రబాబుకు వాళు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం తమకు పట్టాల పంపిణీ పేరుతో మోసం చేసిందని....కానీ కూటమి ప్రభుత్వలో మంత్రి నారాయణ సహకారంతో తమకు కలగా మిగిలిన పట్టాలు నేడు తమ చేతికి వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు.

ఇదీ నేపథ్యం.

నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 1400 మంది పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. భగత్ సింగ్ కాలనీ 54వ డివిజన్ లో వెంకటేశ్వరపురం హైవేను ఆనుకుని ఉంటుంది. ఇక్కడ సుమారు 20 ఏళ్ల నుంచి కొంతమంది పేదవారు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. ఆ తర్వాత కొంతమంది పక్కా ఇళ్లు నిర్మించుకున్నారు. ఇక్కడివారికి కనీస మౌళిక వసతులు లేవు. తాగడానికి నీరు, కరెంట్, రోడ్లు, వీధి లైట్లు కాలువలు వంటి సదుపాయాలు లేవు. 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే భగత్ సింగ్ కాలనీకి సదుపాయాలపై దృష్టి పెట్టారు. ఈ కాలనీలో మొత్తం 1400 కుటుంబాలున్నాయి. ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం, రోడ్లు, కాలువలు వీధిలైట్లు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అయితే 2019కు ముందే ఇక్కడి వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రయత్నాలు చేసినా... కొన్ని కారణాల వల్ల జరగలేదు. 2019లో ప్రభుత్వం మారిపోవడంతో కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టాల ప్రక్రియ వేగవంతమైంది. సర్వేచేసి, అన్ని రికార్డులు పరిశీలించి 1429 మందికి పట్టాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 1400 మంది పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సి ఉండగా...తొలివిడతలో 633 మందికి ఆన్‌లైన్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## సిఎం పర్యటనలో కుదిరిన ఒప్పందాలు




పాడేరు (అల్లూరి జిల్లా) : రంపచోడవరం ఐటిడిఎ ప్రాంతంలో రబ్బరు సాగును ప్రోత్సహించేందుకు వివిధ మౌలిక సదుపాయాల కల్పన, సాగు విస్తరణ కోసం కేంద్రీయ రబ్బర్ బోర్డు ఐటిడిఎతో సిఎం సమక్షంలో ఒప్పందం కుదుర్చుకుంది. గిరిజన ఉత్పత్తుల విక్రయాలు,అరకు కాఫీకి ప్రోత్సాహం కల్పించేందుకు జిసిసితోఒప్పందం కుదిరింది. స్థానికంగా డ్వాక్రా మహిళలు రూపొందించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకుఈఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రభుత్వం చెప్పింది.రాష్ట్ర వ్యాప్తంగావివిధప్రాంతాల్లోఅరకు కాఫీ కియోస్క్‌ను మెప్మా ద్వారా ఏర్పాటు చేసేందుకు మరో ఒప్పందం కుదిరింది.

# అన్న,చెల్లెళ్ల,అక్క,తమ్ముడు,ప్రేమాను రాగాలకు పత్రిక రాఖీ పౌర్ణమి

## రక్షా బంధన్ వేడుకల్లో మంత్రివర్యులు వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని మక్తల్ పట్టణంలోని స్వగృహంలో తన సోదరీమణుల చేత రాఖీలు కట్టించుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ డెయిరీ పశుసంవర్ధక క్రీడా యువజన శాఖ మరియు మత్స శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి అన్నా చెల్లెళ్ళు, అక్క తమ్ముళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగని , నియోజవర్గ ప్రజలంతా రాఖీ పండుగను సుఖ సంతోషాలతో, ప్రేమ ఆప్యాయతలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ల కార్యక్రమంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత, ఇతర కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్.లో రోడ్డుపైన వర్షపు నీరు ఆగి.రోడ్డే వాగు అయ్యింది!



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీ వర్షపు నీరు నిలిచి వాగును తలపిస్తోంది. జాతీయ రహదారి నుంచి నారాయణపేట వైపు వెళ్లే రోడ్డుపై ఉన్న ఎస్బీఐ బ్యాంకు ఎదురుగా తెల్లవారుజామున కురిసిన వర్షానికి ఈ పరిస్థితి ఏర్పడింది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల నీరు రోడ్డుపై నిలిచిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఇతర ప్రయాణికులు భయాందోళనలతో రాకపోకలు సాగిస్తున్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడేరు మండలం వంజంగి వెళ్లిన ముఖ్యమంత్రి



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

చంద్రబాబు నాయుడు వనదేవత మోదకొండమ్మను దర్శించుకున్నారు. గ్రామంలోని కాఫీ ప్లాంటేషన్లోని తోటలను పరిశీలించారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో చంద్రబాబు మాట్లాడారు. ప్రజావేదిక వద్ద గిరిజన ప్రాంతంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు...ప్రారంభోత్సవాలు చేశారు. ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను పరిశీలించారు.

# అన్న అప్యాయతతో మంగళగిరి అక్కా చెల్లెలు మంత్రి నారా లోకేష్ రాఖీ కట్టినారు




ఏపీ మంగళగిరి నివాస్ న్యూస్ ఆగస్టు 9

అన్న ఆప్యాయత.. అక్కా చెల్లెళ్ల అనురాగ బంధం ఆత్మీయ వేడుక రక్షాబంధన్ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టిన మంగళగిరి నియోజకవర్గ సోదరీమణులు.

# జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ టి పి సి, సీఎండీ గురుదీప్ సింగ్ బృందం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నట్లు తెలిపిన ఎన్టీపీసీ బృందం సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టుల్లో దాదాపు 80 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఎంకు వివరించిన ఎన్టీపీసీ సీఎండీ ఫ్లోటింగ్ సోలార్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్రంలో 6700 మెగావాట్ల సామర్థ్యానికి అవకాశం ఉందని తెలిపిన ఎన్టీపీసీ బృందం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్టీపీసీకి అన్ని విధాలా సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఆధార్ ఆధారిత చెల్లింపులు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

తెలంగాణ : రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇకపై ఆధార్ ఆధారిత చెల్లింపులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బ్యాంకు ఖాతాలు,( ఐ ఎఫ్ ఎస్ సి) నంబర్లలో తప్పుల వల్ల చాలామంది ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా 9,100 ఆధార్ ఆధారిత చెల్లింపులు చేపట్టగా మెరుగైన ఫలితాలు కనిపించాయి. దీంతో ఇదే విధానంలో చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఎదురెదురుగా ఢీకొన్న రెండు గూడ్స్ రైళ్లు?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

పట్టాలు తప్పిన గూడ్స్ రైలును మరో గూడ్స్ రైలు ఢీ కొట్టిన ఘటన ఝార?ండ్ రాష్ట్రంలో శనివారం ఉదయం తెల్లవారు జామున చోటు చేసుకుంది, రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ గూడ్స్ రైలు ఇనుము లోడ్‌తో టాటా నగర్ నుంచి పురులియా వైపు వెళ్తుండగా చాందిల్ స్టేషన్ సమీపంలోని పిటాకీ గేట్ 200 మీటర్ల దూరంలో పట్టాలు తప్పింది. అదే సమయంలో మరో గూడ్స్ రైలు ఢీకొట్టడంతో 21 బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ప్రమాదంలో ట్రైన్ డ్రైవర్లు గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే రైల్వే అధికారులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికన ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. 200 మీటర్ల వరకు రైల్వే ట్రాక్కులు దెబ్బతిన్నాయని రైల్వే అధికారులు వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

చోద్యం (అనకాపల్లి) : మండలంలో పప్పు శెట్టిపాలెం జంక్షన్‌కు సమీపంలో మలుపు వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. మండలంలో చోద్యం గ్రామానికి చెందిన పైల ప్రభాకర్ (33) నర్సీపట్నం నుండి సోమవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో చోద్యం కు వస్తుండగా మార్గమధ్యంలో పప్పిశెట్టిపాలెం జంక్షన్ సమీపంలో మలుపు వద్ద కుక్క అడ్డుగా రావడంతో ప్రభాకర ప్రయాణిస్తున్న బైకు అదుపుతప్పి రోడ్డుపైన పడిపోయాడు. తల భాగంలో ముఖంపై తీవ్ర గాయాలు కావడంతో గ్రామస్తుల సహకారంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపించారు. గాయాలు తీవ్రంగా ఉండడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వారు వైజాగ్ కే జి హెచ్ కు సిఫార్సు చేయగా అంబులెన్స్ లో బయలుదేరా సమయంలోనే ప్రభాకర్ మఅతి చెందాడు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని... యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం

## రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన సీనియర్ జర్నలిస్ట్ లు బానోత్ వీరు ఆదాబ్ శ్రీనివాస్





నివాస్ న్యూస్ కొత్తగూడెం

యువత ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని.అలాగే రక్త గ్రహీత ఎవరైతే ఉంటారో వారి కుటుంబ సభ్యుల నుండి కుటుంబ సభ్యులు నుండి గానీ లేదా వారి స్నేహితుల నుంచి గానీ, ఏ బ్లడ్ గ్రూప్ అయినా పర్వాలేదు కనీసం ముగ్గురు డొనేట్ చేయడానికి ముందుకు రావాలని ముగ్గురు ద్వారా రక్తదానం చేయాలని యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె బాలు అన్నారు.శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ జర్నలిస్టులు. నమస్తే తెలంగాణ భానోత్ వీరు. ఆదాబ్ శ్రీనివాస్ లు రక్తదానం చేశారు. రక్తదానం చేయడంలో జర్నలిస్టులు ముందుకు రావడం శుభ సూచికమని సమాజంలో అనేక మార్పులకు జర్నలిస్టులు నాంది పలుకుతున్న తరుణంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు జర్నలిస్టులు ముందుండాలని కోరారు. ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరూ. మరొకరి ప్రాణం కాపాడడం కోసం రక్తదానం చేసే కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో అనేక సంఘటనలను ప్రతినిత్యం అందరం చూస్తున్నామని. రోడ్డు ప్రమాదాలు. గర్భిణీ స్త్రీలు. వ్యాధిగ్రస్తులు.అనేక రుగ్మతులకు గురై అనేకమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నా రని అటువంటి వారిపై సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరూ మెలగాల్సిన అవసరం ఉందన్నారు. యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న ఎవరికి అయినా ఏ సమయంలోనైనా రక్తం కావాల్సి వస్తే మేమున్నామంటూ భరోసానిస్తాము.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్,సీనియర్ జర్నలిస్టులు భానోత్ వీరు. ఆదాబ్ శ్రీనివాస్,తారక రామారావు,బానోతు రాందాస్ నాయక్. ఉపాధ్యాయులు ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్, భరత్, ఫౌండేషన్ సభ్యులు జుబ్బు,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి హరిత దీక్ష మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య

## శ్రీ సాయి రామ్ పుట్టిన రోజు మొక్కను నాటి ఆదర్శంగా నిలుస్తున్న భద్రాచలం ఎంవీఐ భవిష్యత్తు తరాలకు ఆస్తులకు కాదు ఆరోగ్యాన్ని అందించాలి.

నివాస్ న్యూస్ కొత్తగూడెం



అనునిత్యం బిజీబిజీ పనులున్నా... ప్రతి రోజూ క్రమం తప్పకుండా మొక్కలు నాటుతూ.. వాటి సంరక్షణ సైతం ఎంతో బాధ్యతాయుతంగా నిర్వరిస్తూ.. భవిష్యత్ తరాలకు ఆయన ఓ చుక్కానిగా నిలుస్తున్నారు. ఇంతకీ ఆయన ఎవరో కాదు భద్రాచలం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య. ప్రకృతి హరిత దీక్షలో భాగంగా తన కుమారుడు శ్రీ సాయి రామ్ పుట్టిన రోజు సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ లు బానోత్ వీరు,ఆదాబ్ శ్రీనివాస్, రాందాస్ నాయక్,యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ జెబి బాలు,గౌరవ అధ్యక్షుడు లగడపాటి రమేష్ చంద్, సభ్యులు ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్,జబ్బు తో కలిసి శనివారం టి ఎన్ జి ఓ కాలనీ లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. మొక్కలు,చెట్లు,సమస్త మానవాళికి మాత్రమే కాకుండా...మిగిలిన అన్ని జీవరాశు లకు కూడా.. జీవించటానికి ఆక్సిజన్,గాలి రూపంలోను,ఆకులు,గింజలు, కాయలు,పండ్లు ఆహారం, ఔషధాలు గాను,వర్షాలు పడి నీరు అందించడానికి,సకల జీవరాశులు నివసించడానికి ఆవాసాలు గాను, అనుకూలమైన వాతావరణంను ఏర్పాటు చేయడానికి మొక్కలు ఉపయోగపడతాయన్నారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలిని.. ఇవ్వడానికి.. ప్రతి ఒక్కరూ బాధ్యతతో.. తమ ప్రతి పుట్టిన రోజు,పెండ్లి రోజు,వాహనాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రోజున.. ఒక మొక్క చొప్పున నాటి.. జాగ్రత్తగా పెంచి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. పిల్లలకు ఆస్తులతో పాటు మంచి వాతావరణం ఇవ్వాలంటే మొక్కలు నాటాలని ఆయన అన్నారు.

# మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 09



రాఖి పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది, స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆయా సంఘాల పేరు మీద కేటాయించాలని కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది, ఈ మేరకు ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ అందుబాటులో ఉన్నాయో గుర్తించి కేటాయించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం మహిళా సాధికారతకు, మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు మరింత తోడ్పాటు అందించనుంది. వారు ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును అమ్ముకోవడం ద్వారా సంఘాలకు ఆదాయం లభించనుంది. తొలుత సోలార్ పవర్ ప్లాంట్లు చేపట్టే సంఘాలకు నాలుగు ఎకరాల భూమి లీజుకు ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. కానీ, తాజాగా ప్రభుత్వ భూమినే వారి పేరు మీద ఇచ్చేలా నిర్ణయించింది. ఈ కార్యక్రమం కింద మొత్తం వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిని సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది. ఒక్కో మెగావాట్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు రూ.3కోట్లు వ్యయం అవుతుందని అంచనా. ఈ మొత్తంలో 90శాతం బ్యాంకుల ద్వారా రుణాలుగా అందిస్తారు. మిగిలిన 10శాతం మహిళా సంఘాలు భరించాల్సి ఉంటుంది.

# పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి



అమరావతి : రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రాజెక్టులను ప్రజల కోసం మాత్రమే నిర్మించాలని ప్రభుత్వాన్ని ఆలోచనా పరుల ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. పోలవరం-బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలను విరమించుకోవాలన్నారు. ప్రాజెక్టులు ప్రజల కోసం నిర్మించాలి అనే నినాదంతో ఆలోచనా పరుల ఐక్యవేదిక నేతృత్వంలో ఈ నెల 4 నుంచి 6 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులు పలు ప్రాజెక్టులను సందర్శించారు. ఈ బృందంలో రిటైర్డు ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు, రైతు సేవా సమితి అధ్యక్షులు అక్కినేని భవానీ ప్రసాద్, నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల రంగం విశ్లేషకులు టి లక్ష్మీనారాయణ, నల్లమోతు చక్రవర్తి, జొన్నలగడ్డ రామారావు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు కృష్ణమూర్తినాయుడు ఉన్నారు. బృందం పర్యటనలో గమనించిన పలు అంశాలను క్రోడీకరించి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బృందం సందర్శించిన వాటిలో వెలుగొండ ప్రాజెక్టు, శ్రీశైలం జలాశయం పంజ్‌పూల్, ఎస్ఆర్‌బిసితోపాటు పలు ప్రాజెక్టులు ఉన్నాయి.

ప్రభుత్వానికి బృందం చేసిన పలు సూచనలు

రూ.82 వేల కోట్లతో ప్రతిపాదిస్తున్న పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును విరమించుకోవాలి.

రూ.3 వేలకోట్లు వృథా అయ్యే మెగా ఇంజినీరింగ్ కంపెనీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలుపుదల చేయాలి. ఈ పథకంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్టే కూడా విధించిందని, ఇప్పటికే ఖర్చు చేసిన రూ.750 కోట్లను రుషికొండ పద్దులో కలిపేయాలి.వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ఇస్తామన్న ప్యాకేజీలో భాగంగా రూ.10 వేలకోట్లు ఇవిపి ద్వారా లేక మరో విధానంలో తీసుకురావాలి.

# భూ నిర్వాసితులతో మంత్రి వాకిటి శ్రీహరి చర్చలు



నీవాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులు పరిహారం పెంపుపై శనివారం మంత్రి వాకిటి శ్రీహరితో చర్చలు జరిపారు. మక్తల్ లో ని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రైతులు తమ డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి. సంబంధిత మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వివిధ గ్రామాల భూ యజమానులు, ప్రభావిత కుటుంబాలు, నాయకులు హాజరయ్యారు.

# తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టం చేశారు. లిరాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు.

# గుర్తింపు పొందని రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్!




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది, దేశ ఎన్నికల వ్యవస్థ క్రమబద్ధీకరణలో గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది,దేశంలో గుర్తింపు లేని రాజకీయ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం వేటు వేసింది. 334 రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం జాబితా నుంచి తొలిగించింది. వాటిని గుర్తింపు పొందని పార్టీలకు నిర్ధారించినట్లు ఈసీ చెప్పుకొచ్చింది. 2019 నుంచి ఆ పార్టీలు ఎన్నికల్లోనూ పోటీ చేయలేదని వివరించింది. 334 పేరుకు మాత్రమే పార్టీలని, వీటికి భౌతికంగా ఎలాంటి కార్యాలయాలు అందుబాటులో లేవని ఈసీ వెల్లడించింది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపు పొందని పార్టీలను ఈసీ గుర్తించిందని చెప్పుకొచ్చింది. తాజా చర్యతో ఆ సంఖ్య 2,520కి తగ్గిందని తెలిపారు. ఎన్నికల సంఘం వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా.. 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలుగా కొనసాగుతున్నా యని ఈసీ స్పష్టం చేసింది.

# హెడ్ కానిస్టేబుల్ ప్రశంసనీయ చర్య




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

హైదరాబాద్ నగరంలో నిన్న కురిసిన భారీ వర్షాలకు మోకాళ్ల లోతులో నీరు బంజారాహిల్స్‌లోని సుల్తాన్–ఉల్–ఉలూమ్ పబ్లిక్ స్కూల్ సమీపంలో నీటితో నిండిన బస్ స్టాప్‌లో ఒంటరిగా చిక్కుకుపోయి భయపడుతున్న యువతిని గమనించిన సి ఏ ఆర్ ప్రధాన కార్యాలయానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ వర్మ ఏ మాత్రం సంకోచించకుండా, మోకాళ్ల లోతు నీటిలో వెళ్లి యువతిని అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి పోలీస్ వాహనంలో తరలింపు ఆపై సురక్షితంగా యువతిని కుటుంబానికి అప్పగింత

# లక్ష్మీదేవిపల్లి మండలంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు.

ఆదివాసీల హక్కుల సాధనకై ఐక్యపోరాట కార్యాచరణ చేసి





నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

లక్ష్మీదేవిపల్లి మండలకేంద్రంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల ఆదివాసీల ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివాసీల ఆరాధ్యదైవం కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ వారి పోరాట స్ఫూర్తి, పోరాట పటిమను కొనియాడారు. కాకతీయులపై శ్రీ సమ్మక్క సారలమ్మల వీరోచిత తిరుగుబాటు,ఆంగ్లేయులపై బిర్సా ముండా ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల హక్కుల సాధనకై ఐక్యపోరాట కార్యాచరణ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మనాజిల్లలో అధికారికంగా ఆదివాసీ దినోత్సవం జరిపినందుకు ప్రజాపాలన ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పోడియం.బాల రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణె. శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తాటి.పద్మ, నాగమణి,అనిత,శోభారాణి, కుమారి, రాములమ్మ, ఎ ఇ డబ్ల్యు.సి ఎ నాయకులు తెల్లం.వెంకటేశ్వర్లు, రాంబాబు, పెండకట్ల.కృష్ణయ్య, పోలెబోయిన.వెంకటేశ్వర్లు, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు పూణె.నర్సయ్య,చుంచు. జగన్,తాటి. తిరుమల్, తాటి.అశోక్,కుంజ.హైమవతి, ఆర్టీసీ ఆదివాసీ ఉద్యోగులు సూరిబాబు,సారయ్య, చింత.రాములు,శ్రీనివాస్, కొమరం భీం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికీ పోలీసుల విన్నప.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

1. ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి.
2. నడవడానికి 2 సంవత్సరాలు.
3. స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు,
4. ఓటు హక్కు కై 18 సంవత్సరాలు,
5. ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు,
6. పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు... ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము.

కానీ... ఓవర్ టేక చేసే సమయంలో.. వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము.


తర్వాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి..

కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి.

ముందు వెళ్ళేవారు వెళ్ళనీ.. వెనకాల హాయిగా వెళ్ళిపో..

దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ.. హెల్మెట్ వాడుతూ.. వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి. మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి.. జాగ్రత్తగా వెళ్ళండి..

# జిలకర్ర కడుపు ఆరోగ్యానికి వరం దాని నీళ్లు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

జీలకర్ర కడుపు ఆరోగ్యానికి ఓ వరం. దాని నీరు తాగడం వల్ల కడుపులో గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది ఉబ్బరం, అపానవాయువు నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. జీలకర్ర కడుపులోని వాయువును బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. ఆమ్లత్వాన్ని కూడా తగ్గిస్తుంది. జీలకర్ర సహజ యాంటాసిడ్‌గా పనిచేస్తుంది. ఇది కడుపు చికాకును తగ్గిస్తుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో ఫైబర్ ఉంటుంది. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచుతుంది. జీవక్రియను కూడా పెంచుతుంది. జీలకర్ర నీరు జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది.

# జగన్, కేటీఆర్‌లకు 'రాఖీ' మిస్ చేసిన రాజకీయం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

దేశవ్యాప్తంగా రాఖీ పండుగను అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్లు ఘనంగా జరుపుకుంటున్నారు. అయితే, ఇరు తెలుగు రాష్ట్రాలలోని రెండు హై ప్రొఫైల్ కుటుంబాలలో మాత్రం రాఖీ పండుగ సందడి కనిపించడం లేదు. రాజకీయ వైరంతో ఒకరు రాజకీయంగా అంతర్గత విభేదాలతో మరొకరు రాఖీ పండుగ జరుపుకోలేదు. ఏపీ మాజీ సీఎం జగన్‌కు వైఎస్ షర్మిల రాఖీ కట్టకపోవడం కవిత రాఖీ కట్టేందుకు సిద్ధంగా ఉన్నా కేటీఆర్ అందుబాటులో లేకపోవడం హాట్ టాపిక్‌గా మారాయి. కొంతకాలంగా తెలంగాణ రాజకీయాలలో కవిత వ్యవహారం హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. పార్టీకి, కవితకు వచ్చిన గ్యాప్, కేసీఆర్‌కు ఆమె రాసిన లేఖ లీక్ కావడం నేపథ్యంలో కేటీఆర్, కవితల మధ్య గ్యాప్ వచ్చింది. అవన్నీ పక్కనబెట్టి అన్న కేటీఆర్‌కు రాఖీ కట్టేందుకు కవిత సిద్ధమయ్యారని తెలుస్తోంది. అయితే, నిన్న లగచర్లకు చెందిన అక్కచెల్లెమ్మలతో రాఖీ కట్టించుకున్న కేటీఆర్ అటు నుంచి అటే బెంగళూరు వెళ్లారు. నిన్నే తాను రాఖీ కట్టేందుకు ఇంటికి వస్తానని కేటీఆర్‌కు కవిత నిన్న ఉదయం మెసేజ్ చేశారట అయితే, ఆయన బెంగుళూరు వెళ్లిన తర్వాత తాను ఊళ్లో లేనని రిప్లై ఇచ్చారట. దీంతో, రాఖీ పండుగ రోజు కవిత తీవ్ర మనస్తాపానికి గురయ్యారట. రాజకీయపరంగా అభిప్రాయభేదాలు, విభేదాలు, మనస్పర్థలు ఉన్నప్పటికీ అన్న కేటీఆర్‌కు కవిత రాఖీ కట్టేందుకు ముందుకు వచ్చినా, ఆయన పెద్దగా సుముఖత చూపకపోవడంతో ఆమె బాగా హర్ట్ అయ్యారట. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ నాడు కూడా కలవకపోవడంపై కవిత బాధపడుతున్నారట. మరోపక్క, ఏపీలో వైసీపీ నేతలపై, అన్న జగన్‌పై విమర్శలు ఎక్కుపెడుతున్న షర్మిల కనీసం రాఖీ పండుగ నాడు కూడా అన్నకు రాఖీ కట్టేందుకు ముందుకు రాకపోవడం చర్చనీయాంశమైంది.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం శుభాకాంక్షలు.

**ప్రతి మండల కేంద్రంలలో ప్రభుత్వం అధికారికంగా ఆదివాసి దినోత్సవాన్ని జరపాలి.**

**ఆదివాసి చట్టాలను కాపాడాలి.**




భద్రాచలం నివాస్ న్యూస్ ఆగస్టు 9

భద్రాచలం ఆటో జే ఏ సి, సి పి ఐ, ఎం ఎల్ మాసలైన్ పార్టీ, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్, పాత మార్కెట్ సెంటర్ లో గల మన్యం వీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్. మాస్ లైన్ పార్టీ, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు సాధనపల్లి సతీష్ , మునిగేలా శివ ప్రశాంత్ లు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఐటిడిఏ పరిధిలో మాత్రమే అధికారికంగా జరుపుతున్నారని వారన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఆదివాసీల్ని ఐక్యం చేసి మన్యం వీరుల గురించి వివరించి ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ ప్రతి ఆదివాసి బిడ్డని పాల్గొనేలా చేస్తూ ఆదివాసి చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసీలు కలిసి పోరాటాలు నిర్వహించాలని ఆదివాసి ప్రజలందరినీ చైతన్యవంతం చేస్తూ మండల కేంద్రాలలో కూడా అధికారికంగా చేయాలని వారు అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పండగ చేయాలని నిర్ణయించడం సంతోషకరం కానీ ఆదివాసులు పడుతున్న బాధల్ని గుర్తించాలని,ఆదివాసుల్ని మోసం చేస్తూ వ్యాపారాలు ,కాంట్రాక్టర్లు ఇసుక మాఫియా , వైన్స్ సిండికేట్ మాఫియా ఇలా ఎన్నో చేస్తున్నారని వాటి అన్నిటి మీద కూడా వారందరికీ చైతన్యవంతం చేస్తూ వారిని మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ వారి జీవన అభివృద్ధికి సహకరిస్తూ నిరంతరం ఆదివాసీలను ప్రభుత్వాలే ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఆదివాసులందరికీ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఆదివాసి సంస్కృతిని ఆదివాసి చట్టాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు శంకరన్న , శ్రీనివాస్ ,సురేష్ ,పాషా సిపిఐ నాయకులు కొక్కిరేణి అశోక్ కుమార్, ఏసు తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదంనవ వధువు మృతి, భర్తకు స్వల్ప గాయాలు






కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 9

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ వద్ద రాజీవ్ రహదారిపై బైక్ ను గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో నవ వధువు ప్రాణాలు కోల్పోయింది. ఓ మూడు రోజుల క్రితం వివాహమైన ముద్దసాని అఖిల పీజీ సెట్ ఎంట్రన్స్ పరీక్ష రాసి తిరిగి కరీంనగర్ వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. భర్త రాజుతో కలిసి బైక్ పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. నవవధువు అఖిల అక్కడికక్కడే మృతి చెందారు. భర్త రాజు కు స్వల్ప గాయాలయ్యాయి. కాళ్ళ పారాణి ఆరకముందే ప్రమాదంలో నవవధువు ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రమాదం పై ఎల్ఎండి ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# లక్ష్మీదేవిపల్లి మండలంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు.

ఆదివాసీల హక్కుల సాధనకై ఐక్యపోరాట కార్యాచరణతోనే సాధ్యం

నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి





లక్ష్మీదేవిపల్లి మండలకేంద్రంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల ఆదివాసీల ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివాసీల ఆరాధ్యదైవం కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ వారి పోరాట స్ఫూర్తి, పోరాట పటిమను కొనియాడారు. కాకతీయులపై శ్రీ సమ్మక్క సారలమ్మల వీరోచిత తిరుగుబాటు, ఆంగ్లేయులపై బిర్సా ముండా ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల హక్కుల సాధనకై ఐక్యపోరాట కార్యాచరణ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మనాజిల్లలో అధికారికంగా ఆదివాసీ దినోత్సవం జరిపినందుకు ప్రజాపాలన ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పోడియం.బాల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెం. శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తాటి.పద్మ, నాగమణి,అనిత, శోభారాణి, కుమారి, రాములమ్మ, ఎ ఇ డబ్ల్యు.సి ఎ నాయకులు తెల్లం.వెంకటేశ్వర్లు,రాంబాబు, పెండకట్ల. కృష్ణయ్య,పోలెబోయిన. వెంకటేశ్వర్లు,పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు పూణెం.నర్సయ్య, చుంచు.జగన్, తాటి.తిరుమలష్, తాటి.అశోక్,కుంజ.హైమవతి, ఆర్టీసీ ఆదివాసీ ఉద్యోగులు సూరిబాబు,సారయ్య,చింత. రాములు,శ్రీనివాస్,కొమరం భీం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన తాడ్వాయి మాజీ జడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి





**తాడువాయి కాటాపురం మండలం నివాస్ న్యూస్ ఆగస్టు 9**

బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆదేశానుసారంగా ఈరోజు తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామానికి మండల నవతెలంగాణ రిపోర్టర్ తమ్మళ్ల సమ్మయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం తో పాటు 50 కేజీల బియ్యం అందించారు. అదే గ్రామానికి చెందిన జూపాక లక్ష్మీ నరసమ్మ కుటుంబాన్ని పరామర్శించి కొంత నగదు తో పాటు 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మండ్రాతి రాజమౌళి, జాజ చంద్రం, ఇంద్రారపు లాలయ్య, నుశెట్టి రమేష్, దానక నర్సింగరావు, రంగు సత్యనారాయణ, దాయ రోశయ్య, బాసాని రామకృష్ణ, జాజ వెంకన్న, దీలివరీఖాన్, అర్రం కృష్ణ, సాయిరి లక్ష్మీనరసయ్య, లంజపల్లి రాంబాబు, లంజపల్లి వెంకటేశ్వర్లు, పల్లెర్ల మహేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కావలి ఎం.ఎల్.ఎ





**ఏపీ కావాలి నివాస్ న్యూస్ ఆగస్టు 9**

దగదర్తి మండలం మనుబోలు పాడుకు చెందిన దగుమాటి శ్రీనివాసులు రెడ్డి – పద్మావతి దంపతుల కుమారుడు శ్రీకాంత్ రెడ్డి వివాహం మనుబోలుపాడులో శనివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దగతి మండల టిడిపి అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ స్థానిక ఎన్నికలు వ్యూహాత్మకంగా సీఎం అడుగులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9**

తెలంగాణ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సీఎంరేవంత్ వ్యూహాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందుకు తమ వద్ద 3 మార్గాలు ఉన్నాయన్నారు. 50 శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలని చెప్పారు. జీవో ఇస్తే ఎవరైనా న్యాయ స్థానానికి వెళ్తే స్టే వస్తుందని, జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదన్నారు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గమని చెప్పారు. మూడవ మార్గం పార్టీ పరంగా బీసీలకు 42% సీట్లు ఇవ్వడమని చెప్పారు.

## ఐక్య పోరాటాలతోనే విజయం తథ్యం



**ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్, ఆగస్టు 9**

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఈరోజు ఉత్సాహభరితమైన, ఘనమైన వేడుకలు జరిగాయి. నూగురు వెంకటాపురం సహా సమీప గ్రామాల నుండి వందలాదిమంది ఆదివాసీ మహిళలు, యువకులు, వృద్ధులు కలసి పాల్గొని తమ సంప్రదాయ వైభవాన్ని ప్రదర్శించారు. ఘుమఘుమలాడిన గాజుల చప్పుళ్లు, మృదంగాల మ్రోగింపు, కట్టిపడేసిన ఆదివాసీ నృత్యాలు ఈ దినోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సభలో ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు ం "మన భూమి, మన అరణ్యం, మన సంస్కృతి ం ఇవన్నీ మన పూర్వీకుల ఆస్తులు. వాటిని కాపాడుకోవడం మన బాధ్యత. ఐక్యంగా నిలబడ్డపుడే మనపై ఎవరూ గెలవలేరు". ప్రముఖ నాయకులు, కార్యకర్తలు భూహక్కులు, అరణ్యహక్కులు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక హక్కుల సాధన కోసం క్రమబద్ధమైన పోరాటాలు కొనసాగించాలని సంకల్పబద్ధంగా ప్రకటించారు. ఉత్సాహభరితమైన ర్యాలీ, రోడ్డు షో నిర్వహించబడింది. "ఆదివాసీ ఐక్యతే శక్తి!", "మన హక్కులు – మన చేతుల్లోనే!" అనే నినాదాలు మండల కేంద్రాన్ని మారుమ్రోగించాయి. పల్లెల వీధుల నుండి పట్టణ చౌరస్తాల వరకు ప్రతిధ్వనించిన ఈ గళాలు, హక్కుల సాధనలో ఐక్యతే మార్గమని మరోసారి స్పష్టం చేశాయి.


## మలుపు తిరుగుతున్న సినీ కార్మికుల సమ్మె!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9**

సినీ పరిశ్రమలో కొనసాగుతున్న కార్మికుల సమ్మె ఆరవ రోజుకు చేరింది,వేతనాల పెంపు దగ్గర మొదలైంది సంక్షోభం. ఇప్పుడు కొత్తకొత్త కండిషన్లు పుట్టుకొచ్చి,ఇగో సమస్యలు మొదలై, చిక్కుప్రశ్నగా మారింది ప్పుడు. మొన్న లేబర్ కమిషన్‌తో రెండు వర్గాలూ కూర్చుని మాట్లాడినా సంధి కుదరలేదు. 30 శాతం జీతం పెంపు దగ్గర పడ్డ మెలిక మరింత బిగుసుకుంది. నాలుగోరోజే ముగుస్తుందనుకున్న సమ్మె కొనసాగింది. నేటికీ ఆరవ రోజుకు చేరింది, డ్యాన్సర్స్– ఫైటర్స్ విషయంలో లోకల్ వాళ్లను ఎంతమందిని తీసుకోవాలి, నాన్ లోకల్ వాళ్లను ఎంతమందిని తీసుకోవాలి అనే రేషియో లెక్క కూడా కొలిక్కి రాలేదు. ఇవన్నీ తేలిన తర్వాతే వేతనాల పెంపు సంగతి ఆలోచిస్తామంటోంది ఫిలిమ్ ఛాంబర్. ఈ పరిస్థితుల్లో "నో మోర్ షూటింగ్స్".. అంటూ ఫిలిమ్ ఛాంబర్ బ్లాంకెట్ ఆర్డరిచ్చేసింది. ఇకపై ఎలాంటి షూటింగ్‌లు జరపకూడదని, అవుట్ డోర్ యూనిట్లు, స్టూడియో ల్లో షూటింగ్‌లకు అనుమతి ఇవ్వకూడదని ఛాంబర్ నుంచి హుకుం జారీ అయింది. ఫిల్మ్‌ఛాంబర్.. ఫిల్మ్ ఫెడరేషన్‌తో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్‌కి ముందు తర్వాత కీలక వ్యాఖ్యలు చేశారు సినీ కార్మిక నాయకుడు వల్లభనేని అనిల్. తమ డిమాండ్లపై సానుకూల స్పందన లేకపోతే.. భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఫిల్మ్ ఫెడరేషన్ సెక్రటరీ అమ్మి రాజు కూడా ఇదే చెప్పారు. కార్మిక సంఘాలతో చర్చించి యాక్షన్ ప్లాన్ ప్రకటిస్తామం టున్నారు. టాలీవుడ్‌లో శనివారం కార్మికులు, నిర్మాతలు వేర్వేరుగా సమావేశం అయ్యారు,భవిష్యత్ కార్యాచరణపై వీరు ఎలా ముందుకెళతారు? ఇప్పటిదాకా పీటముడిగా మారిన అంశాలపై ఎవరు వెనక్కు తగ్గుతారు? ఎవరు బెట్టువీడతారు. అనేది పెద్ద సమస్య గా మారింది.. మొత్తమ్మీద కోట్లాది రూపాయల బిజినెస్ జరిగే తెలుగు సినీ పరిశ్రమలో ఈ సంక్షోభం, ఈ ప్రతిష్ఠంభన ఎప్పుడు తొలగుతుంది? ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

## ఢిల్లీలో భారీ వర్షాలువందకు పైగా విమాన సర్వీసులు ఆలస్యం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9**

ఢిల్లీ భారీ వర్షాలు కురుస్తున్నాయి. నిన్న రాత్రి నుంచి కురుస్తున్న కుండపోతతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శనివారం కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల నేపథ్యంలో వందకు పైగా విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయని ఢిల్లీ ఎయిర్ పోర్టు, ఇండిగో, స్పైస్‌జెట్ సంస్థలు అడ్వైజరీ విడుదల చేశాయి.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 400 మంది పేద విద్యార్థులకు సహాయం స్కూల్ బ్యాగ్స్ పెన్నులు పంపిణీ






**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఆగస్టు 9**

ములుగు జిల్లా వెంకటాపురం మండలలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు,వెంకటాపురం మండలలలోని. బర్లగూడెం, ఒంటిమామిడి, మైతపురం, నుగురు రాసపల్లి , తిప్పపురం, కలిపాక , కొత్తగుంపు, సూరవీడు కొత్త కాలనీ,సూరవీడు,అంకన్నగూడెం,నాయకులగూడెం గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 400 మంది నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు,నోట్ పుస్తకాలు , పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన,నాయకులగూడెం ప్రధానోపాధ్యాయులు పి సూర్య నారాయణ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం

చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు ముర్రం రాజేష్, కంతి ముత్తయ్య, ఉపాధ్యాయురాలు కారం ఇందిరా పిల్లల తల్లిదండ్రులు బచ్చు రవి, తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ స్టైల్ ప్రతీకారం !

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9**

శత్రువు చేతిలో చచ్చిపోవడం వీరత్వం అవుతుంది కానీ.. ఆ శత్రువు చూసి జాలిపడటం అనేది మానసికంగా చంపేస్తుంది. కుంగి కృశించిపోయేలా చేస్తుంది. అందుకే.. ఓటమి తప్పదని తేలిపోయినప్పుడు దయచేసి నన్ను చంపెయ్.. ఈ ఓటమిని, నీ జాలిని నేను తట్టుకోలేను అనే అనే డైలాగులతో ఉన్న క్లైమాక్సులు ఉన్న సినిమాలు చాలా వచ్చాయి. రాజకీయాల్లో పండిపోయిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఇదే కాన్సెప్ట్ ను అమలు చేస్తున్నారు. తనను ఎన్నో ఇబ్బందులు పెట్టిన వారిని ఏమీ చేయకుండా వదిలేస్తూ.. అలాగే వ్యవహరిస్తున్నారు. ఆయన ప్రత్యర్థులు తమపై రేవంత్ చూపిస్తున్న జాలి చూసి.. తమ పరిస్థితి ఇలా అయిపోయిందా అని వేదన పడే పరిస్థితి కల్పిస్తున్నారు.




కేసీఆర్..కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ కుటుంబానికి చర్లపల్లిలో డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తా. నువ్ లేకపోతే నీ కొడుకుని అయినా లోపల వేస్తా " అనే డైలాగులు రేవంత్ నోటి వెంట ఎన్నిసార్లు వచ్చాయో చెప్పడం కష్టం. రేవంత్ రెడ్డిని.. కేసీఆర్ పెట్టిన ఇబ్బందులు గుర్తు ఉన్న వారికి.. ఆయన ఫైర్ కు కారణం ఉందని అనుకుంటారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ పూర్తిగా మారిపోయారు. అరెస్టులు చేసే అవకాశం వచ్చినా ఎవర్నీ చేయడం లేదు. కేటీఆర్ కు సుప్రీంకోర్టులోనూ ఊరట లభించకపోయినా అరెస్టు చేయలేదు. ఇప్పుడు కేసీఆర్ నూ అరెస్టు చేయడం లేదు. అరెస్టు ఉండదని కూడా చెబుతున్నారు.

అది జాలి కాదు రేవంత్ చేస్తున్న మానసిక హింస

ఎన్నికల ఫలితాలను కేసీఆర్ జీర్ణించుకోలేకపోయారని నేరుగా గవర్నర్ కు రాజీనామా పత్రం ఇవ్వడానికి కూడా ఇష్టపడకపోవడంతోనే అందరికీ అర్థమైంది. రేవంత్ సీఎం అవడం ఆయన అసలు అంగీకరించలేకపోతున్నారన్నది బహిరంగసత్యం. అలాంటి సీఎం.. తాను ఆస్పత్రిలో చేరితే.. క్షేమం కోసం వచ్చి పరామర్శించారు. మరోసారి ఆస్పత్రిలో చేరినప్పుడు ప్రభుత్వం తరపున పర్యవేక్షణ చేశారు. అప్పుడు అక్రమాలు జరిగినా అరెస్టు చేయబోనని చెప్పారు. ఫామ్ హౌస్‌లోనే ఆయన జైలు బతుకు బతుకుతున్నారని తేల్చారు. కేసీఆర్ ను ఓడించడమే పెద్ద శిక్ష అనేశారు. ఇలా తను చిన్న పురుగులా చూసిన తన ప్రత్యర్థి తనను ఇలా చూడటం ఎవరైనా భరించగలరా ?. రేవంత్ నేరుగా టార్గెట్ చేయడం కన్నా.. ఇలా రాజకీయంగా జాలి చూపించి దెబ్బతీయడం రేవంత్ స్టైల్ అనుకోవచ్చు.

పగ, ప్రతీకారాల్లో కొత్త పద్ధతి

రేవంత్ కు అధికారం వచ్చినా ప్రత్యర్థులపై చర్యల విషయంలో దూకుడు లేదు. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కానీ ఆయన ప్రతీకారం తీర్చుకోవడం లేదని ఎవరూ అనుకోవడం లేదు. ఆ ప్రతీకారం అభ్యంతరకరంగా కూడా లేదు. ప్రజలు వ్యతిరేకించేలా లేదు. ఇంకా చెప్పాలంటే.. దాన్ని ప్రతీకారం అనుకోవడం లేదు. కానీ ప్రత్యర్థుల్ని ఎలా హింస పెట్టాలో అలా పెడుతున్నారు. అధికారం ఉందని నేరుగా చర్యలు తీసుకుంటే .. వాళ్లపై జాలి కలుగుతుంది. ప్రజల్లో సానుభూతి వస్తుంది. అలాంటిది రాకుండా .. తానే మంచివాడ్నని అనిపించుకుని తన ప్రత్యర్థులపై పగ తీర్చుకోవడం రేవంత్ స్టైల్. రాజకీయాలకు కొత్త నడక నేర్పుతున్నట్లే అనుకోవచ్చు.

## ఫోన్ టాపింగ్ కేసులో సెట్ అధికారుల వద్దకు వెళుతున్న బండి సంజయ్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9**

కెసిఆర్ ప్రభుత్వం చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారుల వద్దకు సాక్షిగా హాజరు కావడానికి వెళ్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి అమీన్‌పూర్ బీజేపీ మండల శాఖ తరపున అభినందనలు. ఈ సందర్భంగా సోమాజిగూడలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి , సంగారెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తో కలిసి అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు రాజేందర్ గౌడ్, నిమ్మల శ్రీధర్ రెడ్డి , భారతీయ జనతా



పార్టీ మండల యువమోర్చ అధ్యక్షులు ముత్యాల వెంకటేష్, దళిత మోర్చ అధ్యక్షులు కట్ట గణేష్ మరియు హరివిల్లు టౌన్షిప్ కాలనీ వాసులు మహేష్ పూదరి గారు ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క

### అన్న చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి రూపం రాఖీ పండుగ అన్న మంత్రి

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఆగస్టు 9రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం నాడు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క..రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి మంత్రుల నివాస సముదాయంలో ఆయనకు రాఖీ కట్టారు. ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకుని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీతక్క తనకు సొంత సోదరి లాగా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన ఆప్యాయతను వ్యక్తం చేశారు. మినిస్టర్ క్వార్టర్స్ లో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కి రాఖీ కట్టిన మంత్రి సీతక్క సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపిన స్పీకర్ ఏఐసిసి సెక్రెటరీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల సహ ఇంచార్జి విశ్వనాథన్ కి రాఖీ కట్టిన మంత్రి సీతక్క మంత్రికి స్వీట్




తినిపించి కృతజ్ఞతలు తెలిపిన విశ్వనాథన్ ఏఐసిసి తెలంగాణ పూర్వ ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రే, తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం లకు రాఖీ కట్టిన మంత్రి సీతక్క

## క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం

పెద్దాపురం : పాఠశాలల్లో క్రీడలు, క్రీడా సౌకర్యాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎంఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు అన్నారు. శనివారం స్థానిక పద్మనాభ కాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో రూ. 5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్ కోర్టును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. పాఠశాల హెచ్ఎం రవీంద్ర మాట్లాడుతూ ఈ పాఠశాలలో క్రీడా సౌకర్యాల పెంపుదలకు పిఎంఎస్‌హెచ్ఆర్ఐ పథకం ద్వారా రూ. 5 లక్షలు కేటాయించారన్నారు.

# తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రు ల పర్యటనను విజయవంతం చేయాలి


### మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి



**ములుగు మంగపేట మండలం నివాస్ న్యూస్ ఆగస్టు 9**

ఆదివారం10 రోజున మధ్యాహ్నం 12:30 గంటలకు కన్నాయి గూడెం మండలం లోని తుపాకులగూడెం గ్రామం లోని శ్రీ సమ్మక్క -సారలమ్మ బ్యారేజ్ పరిశీలనకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ,బట్టి విక్రమార్క , రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రెవిన్యూ / గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క , ఆహార / పౌర సరఫరల మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, అటవీశాఖ / దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ విచేయుచున్న సందర్భంగా రాష్ట్ర మంత్రులను ఆహ్వానించడానికి మంగపేట మండలం లోని. కాంగ్రెస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ,బ్లాక్,మండల, గ్రామ నాయకులు సీనియర్ నాయకులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు(యస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కిసాన్ కాంగ్రెస్,యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, నాయకులు,మరియు ప్రింట్ / ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ

# 334 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించిన ఎన్నికల కమిషన్



**ELECTION COMMISSION OF INDIA**

Nirvachan Sadan, Ashoka Road, New Delhi-110001

**No. ECI/PN/288/2025** **09.08.2025**

**Press Note**

**Cleaning up the Electoral System: ECI Delists 334 RUPPs**

1. Political parties (National/State/RUPPs) in the country are registered with the ECI under the provisions of Section 29A of the Representation of the People Act 1951.
2. At present, there are 6 National Parties, 67 State Parties and 2854 Registered Unrecognized Political Parties (RUPPs) registered with ECI. (*Annexure*: List of National & State Parties)
3. Guidelines for registration of Political Parties mention that if the party does not contest elections continuously for 6 years, the party shall be taken off the list of registered parties.
4. In addition, as per Section 29A of the RP Act 1951, parties at the time of their registration have to give details like name, address, office bearers etc. and any change has to be communicated to the Commission without delay.
5. Earlier, in June 2025, ECI had directed the CEOs of States & UTs to conduct verification enquiries of 345 RUPPs regarding compliance with the above conditions.
6. CEOs conducted enquiries, issued show-cause notices to these RUPPs and provided each party an opportunity to respond and present their case through personal hearings.
7. Thereafter, based on reports of the CEOs, 334 RUPPs out of the total of 345 RUPPs have been found not complying with the above conditions. The remaining cases have been referred back to the CEOs for reverification.
8. **The Commission, after considering all the facts and recommendations of the CEOs, has delisted 334 RUPPs (Link: https://www.eci.gov.in/list-of-political-parties). Now, out of the total of 2854 RUPPs, 2520 are remaining. This delisting exercise is part of a comprehensive and continuous strategy of the Election Commission to clean up the electoral system.**
9. These RUPPs will now not be eligible to avail any benefit under the provisions of Section 29B and Section 29C of the RP Act, 1951 read with the relevant provisions of the Income Tax Act,1961 and the Election Symbols (Reservation and Allotment) Order, 1968. Any party aggrieved by this order can appeal to the Commission within 30 days of the order.

Apurva Kumar Singh
Assistant Director

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9**

దేశంలో మొత్తం 2854 రిజిస్టర్ అయ్యి.. గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఉన్నాయి. వీటిలో 334 పార్టీలు వరుసగా 6 సంవత్సరాలు ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో డీ-లిస్ట్ అయ్యాయి. ఇప్పుడు మిగిలినవి 2520 మాత్రమే.

తొలగించడానికి కారణాలు

6 సంవత్సరాలు పోటీ చేయలేదు.

చిరునామా, పదవిదారుల వివరాలు అప్‌డేట్ చేయలేదు. ఈసీఐ,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారు.

డీ-లిస్ట్ అయిన పార్టీలకు ఇకపై

పన్ను మినహాయింపు లభించదు.

ఎన్నికల గుర్తు రిజర్వేషన్ ప్రయోజనాలు ఉండవు

# విశాఖపట్నంలో యువ ఖైదీలకు రాఖీలు కట్టిన హోం మంత్రి అనిత.



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 9**

30 మంది ఖైదీలకు రాఖీ కట్టిన మంత్రి. గంజాయి రవాణాలో పట్టుబడిన ఖైదీలకు అవగాహన కల్పించిన హోం మంత్రి. తెలిసి తెలియని వయస్సులో ఈజీమనీ కోసం ఆలోచిస్తే, జీవితాలు నాశనం అయిపోతాయి.బంగారు భవిష్యత్తులను నాశనం చేసుకోకండి హోం మంత్రి అనిత.

# రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్నిప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9**

అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. రాఖీ అనగా రక్షణ బంధం. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. రాఖీపౌర్ణమి నాడు నిత్యపూజలు చేసి ఇంటిలో ఒక చోట ముగ్గు, పీట వేసి సోదరుడుని కూర్చోబెట్టి బొట్టు పెట్టి రాఖీ కట్టవలెను. మిఠాయిలు తినిపించవలెను. సోదరుడు కృతజ్ఞతగా తన సోదరికి ధనము, బట్టలు, నగలు గానీ కానుకగా ఇవ్వడం ఆచారం.

పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం.. నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుడి కి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్పగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.

శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది.

యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః
తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచల

పై శ్లోకాన్ని పఠిస్తూ సోదరి-సోదరునకు విజయ ప్రాప్తి కోసం సోదరుని ముంజేతికి రాఖీ కట్టవలెను. శ్రీ మహావిష్ణువు శక్తిచే మహాబలుడు అయిన బలిచక్రవర్తిని బంధించినట్లుగా, ఓ రక్షాబంధనమా ! నీవు చలించక వీనికి రక్షణ కల్పించుము అని పై శ్లోకం అర్థం.


# పులివెందుల జగన్ అడ్డా కాదు’



**ఏపీ పులివెందుల నివాస్ న్యూస్ ఆగస్టు 9**

పులివెందుల త్వరలో టీడీపీ కంచుకోట కాబోతుందని ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పులివెందులలో వైసీపీ నేతలు చేస్తున్న అల్లర్లను ఈసీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలను దోచుకోవటం సరిపోయిందని.. కేంద్ర ప్రభుత్వం కొప్పర్తికి ఇచ్చిన రూ.1,500 కోట్లు దారి మళ్లించారని ఎంపీ ఆరోపించారు.

# కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభం.




**కడప జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 9**

జమ్మలమడుగు సమీపంలోని సున్నపురాళ్లపల్లె గ్రామం వద్ద JSW సంస్థ నిర్మించే ఈ పరిశ్రమ ప్రహరీ నిర్మాణ పనులకు ఇవాళ భూమి పూజ చేశారు. మూడేళ్లలో మొదటి దశ పనులు పూర్తవుతాయని సంస్థ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పెద్దన్నకు రాఖీ కట్టిన ములుగు చెల్లెమ్మ మంత్రి సీతక్క

### ములుగు చెల్లెమ్మకు కృతజ్ఞతలు తెలియజేసిన పెద్దన్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9**

హైదరాబాద్, ఆగస్టు 9 తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క రాఖీ పండుగను రాష్ట్ర రాజధానిలో ఘనంగా జరిపారు. సోదర సోదరీమణుల అనుబంధాన్ని ప్రతిబింబించే ఈ పండుగ సందర్భంగా, సీతక్క స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాదులో అందుబాటులో ఉన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, నేతల నివాసాలను సందర్శించారు. ప్రతి ఒక్కరి చేతికి రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు మంత్రి సీతక్క. నాయకులు తమ సొంత సోదరిగా భావించి సీతక్కను ఆప్యాయంగా ఆహ్వానించారు.



రాఖీ కట్టించుకుంటూ “సోదరి సీతక్క” అంటూ ఆత్మీయంగా పలకరించి, ఆశీర్వాదాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పైన తీవ్రంగా మండిపడ్డ భారత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 9**

ఫోన్ టాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ చేసిన తన అడ్డగోలు, చిల్లర వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు లీగల్ నోటీసు పంపనున్నట్లు తెలిపిన కేటీఆర్ బండి సంజయ్ 48 గంటల్లోగా క్షమాపణ చెప్పాలి లేకుంటే బండి సంజయ్ ను కోర్టుకు లాగుతామని కేటీఆర్ హెచ్చరిక ఫోన్ ట్యాపింగ్ బండి సంజయ్ చేసిన ఆరోపణల్లో ఒక్క శాతం నిజం ఉందని నిరూపించాలని కేటీఆర్ సవాల్ కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న బండి సంజయ్‌కి నిఘా వ్యవస్థ ఎలా పని చేస్తుందో అనే అంశంలో కనీస అవగాహన లేదునిఘా వ్యవస్థల నిర్వాహన పైన కనీస పరిజ్ఞానం కూడా లేదు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ అబద్దాలు, అనుచిత వ్యాఖ్యలు, ప్రకటనలు అన్ని హద్దులు దాటాయి. ఇంత దిగజారుడు ఆరోపణలు, చిల్లర మాటలు, బజారు మాటలు మాట్లాడడం బండి సంజయ్ కి అలవాటుగా మారింది ఆయన ఫోన్ టాపింగ్ వ్యవహారంలో మాట్లాడిన ప్రతిసారి మరింత దిగజారి




మాట్లాడుతున్నారు.

# పంచభూతాల పూజే - ఆరోగ్య భవిష్యత్తు

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 9:**

“చెట్టు కోయువాడు చెట్టే అవుతాడు, చెట్టు నాటి వాడు పుట్టే పండుగ పూస్తుంది” ు వేమన

“మనిషి భూమిని గెలుచుకున్నాడు కానీ భూమి మనిషిని ఓడిస్తోంది” శ్రీశ్రీ

ప్రకృతి పూజిస్తే – రోగాలు దరిచేరవు

పర్యావరణాన్ని కాపాడితేనే జీవితం పదిలం.

ఆరోగ్యం మందులతో లేదా దవాఖానలతో మాత్రమే కాదు

ప్రకృతితో సమన్వయం కలిగిన జీవనశైలే నిజమైన ఔషధం.

ప్రకృతి విరుద్ధ జీవనం – రోగాల మూలం

చెమట పట్టని యాంత్రిక జీవితం

రసాయనాలతో నిండిన ఆహారం

గాలి, నీరు, నేల కలుషితం

గతంలో పది మందిని కన్న తల్లికి ఆపరేషన్ అవసరం లేకపోయేది.

ఇప్పుడు చిన్న రోగానికే పెద్ద శస్త్రచికిత్స అవసరమవుతోంది.

కారణం ు మనం ప్రకృతిని మరిచిపోవడం, ే వాళన చేయడం.

జంతు, వృక్ష సంరక్షణ – సహజ క్రమ రక్షణ

వేట, అతి మాంసాహారం – సహజ సమతుల్యానికి భంగం

చెట్లు నరికివేయడం – వర్షాభావం

భూగర్భజల కలుషితం ు నీటిలోనే మృతి

ప్రజాధర్మ పార్టీ – పర్యావరణ ఆరోగ్య విప్లవం

1. ప్రకృతి పూజా పథకం – ప్రతి గ్రామంలో పచ్చదనం ఉద్యమం
2. జంతు సంరక్షణ చట్టం – వేట, అక్రమ మాంస వ్యాపారంపై కఠిన చర్య
3. ఆహార శుద్ధి మిషన్ – రసాయనరహిత పంటలకు రైతులకు ప్రోత్సాహం
4. పచ్చ విద్యుత్ ప్రోత్సాహం – ప్రకృతి హాని లేని విద్యుత్ ఉత్పత్తి
5. భూగర్భ జల రక్షణ – పారిశ్రామిక కాలుష్య నియంత్రణ
6. శారీరక శ్రమ ప్రోత్సాహం – పాఠశాలలు, ఉద్యోగాల్లో తప్పనిసరి
7. ఆక్సిజన్ బ్యాంకులు – పట్టణాల చుట్టూ ఘనవనాలు
8. గాలి – నీటి నాణ్యత పరిశీలన – నిరంతరం, ప్రజలకు సమాచారం
9. నిర్మాణాల నియంత్రణ – అనుమతిలేని నిర్మాణాలు, చెట్ల నరికివేతపై చర్య
10. ఆరోగ్య జీవన శిక్షణ – పౌరులందరికీ అవగాహన కార్యక్రమాలు



ప్రకృతే ఔషధం – అదే మన జీవనాధారం

పచ్చని చెట్లు

స్వచ్ఛమైన గాలి

శుభ్రమైన నీరు

సహజ ఆహారం

ఇవే నిజమైన మందులు.

“ఒక చెట్టు నాటితే వంద మందికి జీవం ఇస్తుంది.

ఒక చెట్టు నరికితే వంద తరాలకు శాపం మోపుతావు” ు చుంచు కుమార్

ప్రకృతిని పూజించడం కేవలం పండుగలో చేసే ఆచారం కాదు

అది తరతరాల భవిష్యత్తుకు వేసే విత్తనం.

ఇది పాటిస్తే మన పిల్లలు రోగరహితంగా, సుఖసంతోషాలతో

“పర్యావరణ తల్లి ఒడిలో” జీవిస్తారు.

# శ్యామ్ ఇన్స్టిట్యూట్‌కు హోంమంత్రి కితాబు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కాకినాడ : ఇటీవల విడుదలైన ఎపి పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ‘శ్యామ్ ఇన్స్టిట్యూట్’ యాజమాన్యానికి హోంమంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. శనివారం ఇన్స్టిట్యూట్ చైర్మన్ గుంటూరి శ్యామ్, డైరెక్టర్ శైలజా, స్టేట్ టాపర్స్‌గా నిలిచిన శ్యామ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు జి.నానాజి, జి.రమ్యమాధురి, ఎం.అచ్యుతరావు, ఎన్.భవాని విశాఖలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడంలో శ్యామ్ ఇన్స్టిట్యూట్ కీలకపాత్రను పోషించిందని హోం మంత్రి అభినందించారు. ప్రభుత్వం ప్రకటించిన 6,014 కానిస్టేబుల్ పోస్టులలో 4,673కి పైగా పోస్టులను శ్యామ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులే కైవశం చేసుకోవడం అభినందనీయమన్నారు. విశాఖ జిల్లాకు చెందిన జి.నానాజీ 168 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌ను, శ్రీకాకుళం జిల్లాకు చెందిన పి.అప్పలనాయుడు 167 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్‌ను, విజయనగరం జిల్లాకు చెందిన జి.రమ్యమాధురి 159 మార్కులతో మహిళా విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకను, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎస్.భవాని 154 మార్కులతో మహిళా విభాగంలో స్టేట్ సెకండ్ ర్యాంకును, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఎం.అచ్యుతరావు 144.5 మార్కులతో ఎపిఎస్‌పి విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడమే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో డిస్ట్రిక్ ఫస్ట్ ర్యాంకులను సాధించినందుకు హోంమంత్రి శ్యామ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులను, శ్యామ్ దంపతులను ప్రత్యేకంగా అభినందించారు.

# ఇండియా యూత్ కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





వైరా ప్రతినిధినివాస్ న్యూస్ ఆగస్టు 9

వైరా మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, ఇజ్జగని సత్యంనిప్పు కార్యాలయం

ఇండియన్ యూత్ కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైరా మండలం కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, ఇజ్జగని సత్యం (నిప్పు) ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ స్వీట్స్ పంచి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... భారతదేశంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషిస్తుంది కాంగ్రెస్ పార్టీకి ప్రధాన అనుబంధ సంఘంగా యూత్ కాంగ్రెస్ ఆర్గనైజేషన్ నిర్వహించడం జరుగుతోంది యువజన కాంగ్రెస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా కొత్త నాయకత్వాన్ని తయారు చేయడంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషిస్తుందని యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన ఎందరో మంత్రులు, ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు అయినారని యూత్ కాంగ్రెస్లో పనిచేయటం అదృష్టంగా యూత్ కాంగ్రెస్ నాయకులు భావిస్తారని యూత్ కాంగ్రెస్ లక్ష్యం అంతిమంగా కాంగ్రెస్ పార్టీనీ అధికారంలో తీసుకురావడానికి యువత యూత్ కాంగ్రెస్ లో నిరంతరం కష్టపడి పని చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. యూత్ కాంగ్రెస్ అనేక ఉద్యమాలు చేసే కాంగ్రెస్ పార్టీ ఫ్రంట్ అల్ సంస్థగా స్థాపించటం ద్వారా, మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ఎంతగానో కృషి చేసి 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించాలని సంకల్పాన్ని ముందుకు తీసుకొచ్చి దాన్ని సహకారం చేసినారు యూత్ కాంగ్రెస్ లో సంజయ్ గాంధీ నాయకత్వంలో యువజన కాంగ్రెస్ చెట్ల పెంపకం కుటుంబ నియంత్రణ వంటి కార్యక్రమాలను చేపట్టి గృహహింస మరియు వరకట్నం మరణాలకు వ్యతిరేకంగా పోరాడిందని. సంజయ్ గాంధీ మరణ అనంతరం రాజీవ్ గాంధీ యువజన కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టారు రాజీవ్ గాంధీ 1984లో ప్రధానమంత్రి అయిన తర్వాత రాజీవ్ గాంధీ ఓటు వయస్సును 18 ఏళ్లకు తగ్గించారు రాహుల్ గాంధీ 2007 సెప్టెంబర్లో 24న అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై జాతీయతతో పాటు ఇండియన్ యూత్ కాంగ్రెస్ బాధ్యతలు కూడా చేపట్టే అనేక ఉద్యమాలు తర్వాత అనేక ఉద్యమాలు చేసిన ఘనత యువజన కాంగ్రెస్కె దక్కిందని ఈ సందర్భంగా పేర్కొంటున్నాం. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ జాన్ పాషా (గన్ను), వైరా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పిడియాల వినోద్, యూత్ కాంగ్రెస్ నాయకులు దొంతబోయిన నీతిన్ (సన్నీ)యాదవ్, తోటకూర వీరబాబు, చింతల మహేష్, మేకల మధు, పల్లపు గోపి, తోటకూర వీరబాబు, పర్స శ్రీను, పంది గిరి, గురు మహేందర్, స్టాలిన్, చారి, వెంకట సాయి, మనోజ్, తిరుపతిరావు, చంద్రం, విష్ణు, కిషోర్, శివ, శ్రీను, సాయి తదితర యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సొంత చెల్లెళ్లే రాఖీలు కట్టని నేతలు ఎలా ఆదర్శం !?



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు యువనాయకుల పరిస్థితి ఇంట్లో ఈగల మోత..బయట పల్లకీలో మోత అన్నట్లుగా మారింది. సొంత చెల్లెళ్లు రాఖీలు కట్టేందుకు సిద్ధంగా ఉండరు కానీ.. బయట నుంచి ఇతరులు మాత్రం వచ్చి .. మా అన్న మహానుభావుడు అని రాఖీలు కట్టేస్తూ ఉంటారు. సొంత చెల్లికే న్యాయం చేయని వాడు బయట వారికేం చేస్తూంటారని వారి ప్రత్యర్థులు విమర్శలు చేస్తూంటారు. ఈ సమస్యను వారు తెలివిగా పరిష్కరించుకోలేక రోడ్డుపై పడిపోతున్నారు. ఫలితంగా ఈ అన్నల ఇమేజ్ మసకబారిపోతోంది.

సొంత మీడియాలోనూ చెల్లెళ్లకు చోటు లేదు !

రాఖీ పండుగ వస్తే సొంత మీడియాలో అన్నాచెల్లెళ్ల ఆత్మీయత గురించి కుప్పలుకుప్పలుగా కథనాలు కనిపించేవి. ప్రతి పేజీలోనూ వారిద్దరి ఫోటోలు ఉండేవి. కానీ ఇప్పుడు ఎలాంటి అనుబంధాలు కనిపించడం లేదు. చెల్లి ఫోటోలు పత్రికల్లో, టీవీల్లో కనిపించకుండా బ్యాన్ చేసేశారు. ఇక సోషల్ మీడియాలో శుభాకాంక్షలు చెప్పే అవకాశం కూడా లేదు. కేటీఆర్ రాఖీ ముందు రోజు.. లగచర్ల నుంచి ఓ మహిళను పిలించుకుని రాఖీ కట్టించుకున్నారు. రాఖీ రోజు ఊళ్లో ఉండకూడదని నిర్ణయించుకున్నారు. జగన్ రెడ్డి కి రాఖీ కట్టడం కాదు కదా ఇప్పుడు ఆయన నీడ కూడా సహించేందుకు షర్మిల సిద్ధంగా లేరు.

ఏపీ నాటి అనుబంధాలు
అన్నీ ఫేకేనా ?

సాక్షి పత్రికలో అన్నీ బాగున్న రోజుల్లో జగన్, షర్మిల అనుబంధం గురించి వచ్చే కథనాలు చదివితే పాలకులకు కళ్లు చెమర్చుతాయి. జగన్ రెడ్డి కి చెల్లి అంటే అంత ఇష్టమా అని వైసీపీ క్యాడర్ అనుకునేవారు. కానీ అసలు అవన్నీ సాక్షిలో లక్షలకు లక్షలు జీతాలు ఇచ్చి చేయి తిరిగిన రచయితలతో రాయించుకున్న కాల్పనిక కథలు అని ఇప్పుడు అందరికీ క్లారిటీ వచ్చింది. అసలు జగన్ కు.. తల్లి, చెల్లి అనే సెంటిమెంట్ లేదని వారి పై ఆస్తుల కోసం కోర్టుకెళ్లినప్పుడే తేలిపోయింది. సోషల్ మీడియాలో వారి క్యారెక్టర్లపై నిందలు వేయడం.. చెల్లి చీర రంగు గురించి మాట్లాడినప్పుడే ఆయన ఎంత ఘోరమైన మనస్తత్వం ఏమిటో ప్రజలకు తేలిపోయింది. ఆయన రాఖీ పండుగ అంటే ఇప్పుడు అసహ్యించుకుంటారు.

రాజకీయ స్వార్థం కోసం కుటుంబ బంధాలను వదిలేసిన నేతలు

కేటీఆర్, జగన్ ఇద్దరూ రాజకీయ, ఆస్తుల స్వార్థాల కోసం సొంత సోదరీమణుల్ని వదిలేశారు. కవిత రాజకీయంగా తనకు ప్రాధాన్యత కోరుకున్నారు. కానీ తనకు అడ్డం ఉండకూడదని కేటీఆర్ అనుకుంటున్నారు. జగన్ రెడ్డి .. తనకోసం విపరీతంగా కష్టపడిన చెల్లికి చిన్న పదవి ఇవ్వలేదు. తండ్రి కి ఇచ్చిన మాట ప్రకారం అయినా ఆస్తులు పంచలేదు. ఇలాంటి వాటి కోసం చెల్లెళ్లను రోడ్డుపై పడేసిన అన్నలు మిగిలిన మహిళలందరికీ మేలు చేస్తామని.. వారికి గొప్ప అన్నగా ఉంటామని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రజలు .. ముఖ్యంగా మహిళలు ఎలా నమ్ముతారు ?

# అనురాగ బంధమే బలం రక్షాబంధన్ పండగ మంత్రి లోకేష్






ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 9

తోడబుట్టిన అక్కాచెల్లెళ్లు లేని నాకు దేవుడిచ్చిన కోట్లాది మంది తోబుట్టువులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. తల్లికి వందనం చేసి, స్త్రీశక్తిని మహాశక్తిగా మార్చే మా సంకల్పానికి ఆడపడుచుల అనురాగబంధమే బలం. రక్షాబంధన్ పండుగ సందర్భంగా మీరు కడుతున్న రాఖీ సాక్షిగా ఇదే నా హామీ.. అన్నగా, తమ్ముడిగా మీ రక్షణ మా బాధ్యత.

# గిరిజన ప్రాంతాలలో నూరు శాతం భవనాలు ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

ఆగస్టు 9 గిరిజన ప్రాంతాలలో నూరుశాతం శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని సంకల్పించాం. మారుమూల ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం రూ. 45.02కోట్లు విడుదల చేస్తూ జీ.ఓ నెం.264ని విడుదల చేయడం జరిగింది. ఇప్పటివరకు భవనాలు లేని, పూర్తిగా నూతన భవనాలు అవసరమైన 286 పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణానికి మరియు 85పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మతుల కోసం మొత్తంగా రూ. 45.02కోట్లు కేటాయించడం జరిగింది. ఈ పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశాలు జారీచేశాను. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

School Education Department – Chief Minister Assurances - Assurances given by the Hon'ble Chief Minister during visit to Alluri Sitarama Raju district on 02-11-2024 – Administration sanction for an amount of Rs.4502.05 lakhs for taking up the construction of Additional Class Rooms and repairs to certain schools in Alluri Sitarama Raju District – Orders – Issued.

SCHOOL EDUCATION (PROG-IV) DEPARTMENT

G.O.Rt.No.264 Dated:08-08-2025.
Read the following:-

1. From the Commissioner, School Infrastructure (FAC), Mangalagiri, Guntur Dist., Lr. No.2641964/MBMB/2024, Dated 14-01-2025.
2. Govt. Memo No. SEDNOCSE(ISSC)/39/2025-PROG-IV (2713790), Dt.09.05.2025.
3. From the State Project Director, APSS, e-file No. ESE02/1030/2024 - CIVIL SEC-SSA (Comp. No.2641964), Dt.06.08.2025.

*****

ORDER:-

In the circumstances reported by the Commissioner of School Infrastructure and the State Project Director, A.P.S.S., vide references 1st and 3rd read above, Government after careful examination of the matter, hereby accord administrative sanction for an amount of Rs.4502.05 lakhs to take up the construction of 286 Additional Class Rooms and repairs in 85 Schools in Alluri Sita Rama Raju district as mentioned in the reference 3rd read above.

2) The Commissioner of School Infrastructure and the State Project Director, A.P.S.S., shall take necessary action in the matter accordingly.

3) This orders issues with the concurrence of the Finance (FMU-SE) Department vide their U.O.No.FIN01-FMU0PC/6/2025-FMU-SE (Comp.No.2718177), dated 08/08/2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
KONA SASIDHAR
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of School Infrastructure, A,P., Mangalagiri, Guntur district.
The State Project Director, A.P. Samagra Siksha, A.P., Vijayawada.
The Director of Treasuries & Accounts, A.P., Vijayawada.
The Pay & Accounts Officer, A.P., Vijayawada.
The Finance (FMU-SE) Department.
PS to Secretary to Govt. (School Edn.)
OSD to Min (HRD, ITE).
SF/SC.

//FORWARDED::BY ORDER//
SECTION OFFICER

# సోదర భావంతో మంత్రికి రాఖీలు



ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 9

శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణంలో మెరిసింది. వివిధ హోదాల్లో ఉన్న మహిళలు, గృహిణులు రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి సోదర భావంతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రాఖీ పండుగ అంటేనే సోదర,సోదరీమణుల అనుబంధానికి, ఆప్యాయతకు ప్రతీక అన్నారు. ఒక అన్నగా ఆడబిడ్డలకు అండగా ఉంటానని తెలిపారు. దీంతో వారు చాలా సంతోషంగా మీరు మాకు సోదరుడు మాత్రమే కాదు, మా కుటుంబానికి అండ" అని కొనియాడారు. మహిలందరికీ మంత్రి గారు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షాలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాలకు హాజరయ్యారు. అక్కడ కూడా మహిళల చేత రాఖీలు కట్టించుకున్నారు.

# ఏపీ360 న్యూస్ ఛానల్ ప్రారంభం






నర్సీపట్నం నివాస్ న్యూస్ ఆగస్టు 9

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేడు నర్సీపట్నంలోని తన నివాసంలో ఏపీ.360 న్యూస్ ఛానల్ను ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ

"ప్రజలకు నిజమైన సమాచారం, సమగ్ర విశ్లేషణ అందించే న్యూస్ ఛానల్లు ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులని నిష్పాక్షికత, పారదర్శకతతో రాష్ట్ర అభివృద్ధి / ప్రజల సమస్యల పరిష్కార దిశగా ఏపీ,360 న్యూస్ ముందుండాలి" అని ఛానల్ ప్రతినిధులకు అయ్యన్నపాత్రుడు తెలియజేశారు.

# రక్షాబంధన్ వేళ ఆర్టీసీ టికెట్ల పెంపు – ప్రజల ఆగ్రహం





నిజామాబాద్ ప్రతినిధి – నివాస్ న్యూస్, ఆగస్టు 9:

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ పండుగ దేశవ్యాప్తంగా ఉత్సాహంగా జరుగుతోంది. పండుగ సందర్భంగా పట్టణాల నుండి పల్లెలకు వెళ్లే ప్రయాణికుల రద్దీ పెరుగుతున్న వేళ, ఆర్టీసీ తీసుకున్న టికెట్ ధరల పెంపు నిర్ణయం సామాన్యుల ఆగ్రహానికి కారణమైంది.

ఆరోపణలు ఏంటి?

ప్రజల ఆరోపణల ప్రకారం – సాధారణ టికెట్ ధర కంటే ఈసారి మూడింతలు వసూలు చేస్తున్నారు. ఒకవైపు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఇస్తున్నామనే ప్రచారం చేస్తూనే, ఆ ఖర్చును పరోక్షంగా మగవారి టికెట్లపై వేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మగవారు కొనే ఒక్క టికెట్ ధరలోనే ఆడవారి ఉచిత ప్రయాణ రుసుము కూడా చేర్చుతున్నారని ఆరోపణ.

ఫలితంగా ఒక టికెట్ ధర సాధారణ కంటే రెండు మూడు రెట్లు పెరిగిందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల ప్రశ్నలు

ఉచిత పథకాలు ఒక చేత ఇవ్వడం, మరో చేత అధిక ఛార్జీల రూపంలో తిరిగి తీసుకోవడం న్యాయమా?

పండుగ సీజన్లో సౌకర్యం ఇవ్వాలి గాని, భారంగా ఎందుకు చేస్తున్నారు?

ఉచిత పథకాల భారాన్ని ఎందుకు మిగతా ప్రయాణికులపై వేస్తున్నారు?

ప్రజల పరిస్థితి – ఆర్థిక దీనస్థితి

పండుగ సన్నాహాల్లోనే ఖర్చులు మోస్తున్న కుటుంబాలకు, ఈ పెరిగిన టికెట్ రేట్లు మరింత భారంగా మారాయి. కొంతమంది మహిళలు కూడా "మా కోసం ఉచిత బస్ ఇస్తున్నా, మా కుటుంబంలోని మగవారి టికెట్పై అదనంగా వసూలు చేస్తే ప్రయోజనం ఏమిటి?" అని ప్రశ్నిస్తున్నారు.

విమర్శకుల అభిప్రాయం

ప్రభుత్వం ఉచిత పథకాలకు పేరుపెట్టి, ఆ ఖర్చును పరోక్ష పన్నులు, ఛార్జీల రూపంలో వసూలు చేయడం ప్రజల పట్ల అన్యాయం. నిజమైన ప్రజా పాలన అంటే పండుగ సమయంలో భారం తగ్గించి, సౌకర్యం కల్పించడం.

ప్రజల డిమాండ్– ప్రభుత్వం జంపింగ్

ఉచిత పథకాల ఆర్థిక భారాన్ని సాధారణ ప్రయాణికులపై వేయకూడదు.

పండుగ సీజన్లో టికెట్ ధరలు పెంచకూడదు.

రవాణా సౌకర్యాలను అందుబాటు ధరల్లో అందించాలి.

ప్రజల సందేశం స్పష్టం ు "ఒక చేత ఉచితం, మరో చేత కఠిన వసూలు" విధానం కొనసాగితే, ప్రజలు స్థానిక ఎన్నికల్లోనే సమాధానం చెబుతారు. ఇదే పునరావృత్తమైతే ప్రజాపాలన ప్రభుత్వం పాపం మూట కట్టుకోవాల్సి వస్తుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

# అవసరానికి మించి భూ సమీకరణ

నివాస్ న్యూస్ ప్రతినిధి

తుళ్లూరు:అభివృద్ధి పేరుతో రైతుల భూములను అవసరానికి మించి లాక్కోవడం, సారవంతమైన పంట భూములను ఇష్టానుసారం బలవంతంగా తీసుకోవాలనుకోవటం సరైంది కాదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వంకాయలపాటి శివనాగరాణి అన్నారు. 2015లో భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్) నుంచి మండలంలోని పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్రపురం గ్రామాలను ప్రభుత్వం మినహాయించింది. దీంతో ఈ మూడు గ్రామాల్లో యథావిధిగానే పంటలు సాగవుతున్నాయి. తాజాగా రాజధాని నిర్మాణానికి మలి విడత భూ సమీకరణకు ప్రభుత్వం తెరతీసింది. పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్రపురంలోని పొలాలను భూ సమీకరణ ద్వారా తీసుకోవాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులు ఎం.రవితో కలిసి శివనాగరాణి శనివారం పర్యటించి రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెదపరిమిలో 6,513ఎకరాలు, వడ్డమానులో1936,హరిశ్చంద్రపురంలో 2428 ఎకరాల పొలాలున్నాయని, వడ్డమాను, పెదపరిమిలో పత్తి, మిర్చి, మినుము, పెసర తదితర పంటలు పండుతున్నాయని, కృష్ణానది తీరంలో ఉన్న హరిశ్చంద్రపురంలో అరటి, కంద, పసుపు లాంటి ఉద్యాన పంటలు కూడా సాగవుతున్నాయని చెప్పారు. అయితే వీటిని రాజధానినిర్మాణం,రైల్వే లైన్ కోసమంటూ తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైందని, ఇందుకోసం గ్రామ సభలు నిర్వహించినా రైతుల నుండి వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. భూములను ఇష్టారాజ్యంగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి, పోలీసుల్ని అడ్డగోలుగా ఉపయోగించి భూములు లాక్కోవడం ఆపేయాలన్నారు. సన్న, చిన్నకారు రైతుల నుండి అవసరాలకు మించి లక్షల ఎకరాలు సేకరించి కార్పొరేట్లకు కట్టబెట్టి తద్వారా ప్రభుత్వమే భూ వ్యాపారం

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ప్రత్తిపాడు : రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. శనివారం సుబ్బారెడ్డి సాగర్ ఆయకట్టు నీటిని ఎంఎల్ఎ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుబ్బారెడ్డి సాగర్ ఆయకట్టు ద్వారా 10 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతుల పెట్టుబడికి అవసరమైన నగదును వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు.